بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 05.07.2024 (Telugu)**

# బద్రుల్ మౌయిద్, దౌమతుల్ జందల్ యుద్ధాల సంఘటనల ప్రస్తావన

## విశ్వశాంతి స్థాపన, ముస్లింల ఐక్యత కొరకు దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 05.07.2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ
نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

నేడు రెండు యుద్ధాల గురించి ప్రస్తావింతును. మొదటి యుద్ధం బద్రుల్ మౌయిద్. ఇది హిజ్రి నాలుగవ సం॥లో సంభవించెను. ఈ యుద్ధంను బద్రుస్సానియ, బద్రుస్సుఘ్రా అని కూడ అంటారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి నాలుగవ సం॥లోని షాబాన్ నెలలో బదర్ వైపు బయలు దేరారు. కొందరు నెల గురించి విభేదించారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. హిజ్రి నాలుగవ సం॥లోని షవ్వాల్ నెలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరారు. ఈ యుద్ధంనకు కారణాలు ఇట్లు గలవు. అబూసుఫ్యాన్ బిన్ హరబ్ ఉహద్ యుద్ధం నుండి తిరిగి వెళ్తున్నప్పుడు ఇట్లనెను. వచ్చే సం॥ మనం బద్రుస్సుఘ్రా ప్రాంతంలో మరల కలుద్దాం. మనం అక్కడ యుద్ధం చేద్దాం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ (రజి) తో ఇట్లు సమాధానమివ్వాలని ఆదేశించిరి. 'చెప్పు. అవును ఇన్ షాఅల్లాహ్.' మరో కథనం ప్రకారం వారు స.అ.స స్వయాన 'ఇన్ షాఅల్లాహ్' అన్నారు.

మక్కాకు మదీనాకు మధ్యలో ఉన్న ప్రఖ్యాత బావి పేరు బదర్. ఇది మదీనాకు సుమారు 150 కిలో మీటర్ల దూరాన దక్షిణ పడమరన ఉన్నది. మూర్ఖత్వ కాలంలో జీఖాద ఒకటవ తేదీ నుండి ఇక్కడ ఎనిమిది రోజుల పాటు జాతర నిర్వహించబడేది. అబూసుఫ్యాన్ యుద్ధంను మాత్రం ప్రకటించెను. కాని సమయం సమీపిస్తున్న కొద్ది అతడు యుద్ధంను దాటవేయుటకు ప్రయత్నిస్తుండెను. ప్రజలకు మాత్రం ఒక పెద్ద సైన్యంతో తాను మదీనాపై దాడి చేయుటకు సిద్ధమగుతున్నట్లు చూపిస్తుండెను. ఇందుకు అతడు 20 ఒంటెల ఆశ చూపి నుఐమ్ నామము గల ఒక వ్యక్తిని మదీనాకు పంపించెను. అతడు యుద్ధం గురించి అబూ సుఫ్యాన్ సన్నాహాలను చాలా ఎక్కువగా ప్రస్తావిస్తు ముస్లింలను భయభ్రాంతులకు గురి చేసి యుద్ధం చేయకుండా నిలువరించాలని ప్రయత్నించెను. కాని వినమ్రులైన ముస్లింలు అతని మాటలను నమ్మక యుద్ధం కొరకు వెళ్తామని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లంకు నమ్మకం కలిగించిరి.

అబూసుఫ్యాన్ సైన్య సన్నాహాల గురించి సమాచారం అందగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాంబికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ కుమారుడైన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్‌ను మదీనాకు అమీర్‌గా నియమించిరి. వీరు చాలా గట్టి, త్యాగస్ఫూర్తి గల ముస్లింగా ఉండిరి. మరో కథనం ప్రకారం వారు స.అ.స. అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి)ను అమీర్‌గా నియమించిరి. వారు స.అ.స. తమ జెండాను హజ్రత్ అలీ (రజి)కు అప్పగించిరి. ముస్లింలు తమ వ్యాపార సామాగ్రితో బదర్ వైపు బయలు దేరిరి.

బాహ్యంగా ముస్లింలు అబూసుఫ్యాన్‌తో యుద్ధం కొరకు బయలు దేరిరి. కాని అబూసుఫ్యాన్ యుద్ధంకు రానే రాడని లేదా వచ్చినను అల్లాహ్ తఆలా ముస్లింకు విజయం ప్రసాధిస్తాడనే నమ్మకం ముస్లింలకు ఉండెను. అందుకే ముస్లింలు తమ వెంట వ్యాపార సామాగ్రిని తీసుకెళ్లారని తెలుస్తుంది. ఆయా తేదీలలో జరిగే జాతరలో వ్యాపార సామాగ్రిని విక్రయించి లాభం అర్జించాలని ముస్లింలు భావించిరి. తార్వత అలాగే జరిగింది.

ఖురైష్‌లు రెండు వేల సంఖ్యలో అబూసుఫ్యాన్ నాయకత్వంలో బయలు దేరిరి. మక్కా నుండి కేవలం 22 కి॥ మీ॥ల ప్రయాణం చేసిన తర్వాత అబూసుఫ్యాన్ మరియు అవిశ్వాసుల సైన్యం ధైర్యం కోల్పోయి ముస్లింలతో యుద్ధం చేయుటకు సాహసించలేక పోయారు. సైన్యంలో తిరుగు ప్రయాణంను ప్రకటిస్తు అబూసుఫ్యాన్ ఇట్లనెను. వర్షాలు పడి పంటలతో నిండిన సం॥లో యుద్ధం చేయుట మీకు మంచిది. ఇప్పుడు అనావృష్టి కాలము. కావున నేను తిరిగి వెళ్తున్నాను. మీరు కూడ నాతో రండి.

అబూసుఫ్యాన్ ఈ నిర్ణయంతో మొత్తం సైన్యం తిరిగి మక్కాకు వెళ్లెను. ఏ ఒక్కరు కూడ కూడ ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదు. ముస్లింలతో పోటీ చేయుట గురించి అవిశ్వాసులలో ఎంత భయముండెనో దీని ద్వారా స్పష్టమగుతుంది.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ 8 రాత్రులు విడిది చేసిన తర్వాత తిరిగి వచ్చేసిరి. ఇలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లామీ సైన్యం మొత్తం 16 రాత్రులు మదీనాకు బయట గడిపిన తర్వాత తిరిగి వచ్చేసిరి. శత్రువులు పోటీకి సాహసించలేకపోయారు. వారికి అవమానం దక్కగా ముస్లింల ధైర్య సాహసాలు రెట్టింపైనవి. తర్వాత కొందరు వ్యాపారులు మక్కాకు వచ్చినప్పుడు ముస్లింల పటిష్టత, సంకల్పం గురించి అబూసుఫ్యాన్‌కు సమాచారం ఇవ్వగా మక్కా ఖురైష్‌లు తమ పిరికితనం, వాగ్దాన భంగం గురించి చాలా పశ్చత్తాపపడిరి.

రెండవ యుద్ధం దౌమతుల్ జందల్. ఇది హి॥జి ఐదవ సం॥లో 25 రబీఉల్ అవ్వల్ తేదీన సంభవించెను. ఈ ప్రాంతం మదీనా నుండి 450 కి॥ మీ॥ దూరంలో ఉండెను. ప్రాచీన కాలంలో ఈ ప్రయాణం 15 నుండి 17 రోజులలో పూర్తయ్యేది. ఇక్కడ చాలా పెద్ద వ్యాపార సంత (మార్కెట్)

నిర్వహించబడేది. మదీనా నుండి చాలా దూరాన రోమ్ ప్రభుత్వ దేశమైన సిరియా సరిహద్దుల సమీపంలో జరిగిన మొదటి యుద్ధం ఇది. దీని నేపథ్యమేమనగా ముస్లింల నుండి పదే పదే ఓటమి చెందుతు, పెరుగుతున్న ముస్లింల బలాన్ని గమనిస్తు ధర్మ శత్రువులు ముస్లింలను, ఇస్లాంను నామరూపాల్లేకుండా చేయుటకు ఏదో ఒక అవకాశం కొరకు ఎదురుచూస్తుండిరి. దీనికి కార్యరూపం దాల్చుతు మదీనాకు చాలా దూరం ఉత్తరాన సిరియా సరిహద్దు సమీపంలో దౌమతుల్ జందల్ చుట్టు గల తెగలు ఇస్లామీ ప్రభుత్వంను ఎదురించుటకు ఒక పెద్ద సైన్యంను సిద్ధం చేయడం మొదలు పెట్టెను.

వీరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తు వ్యాపార బృందాలను దోచుకునేవారు. ఈ పరిస్థితుల గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందగా దౌమతుల్ జందల్ పెద్ద సైన్యంను సిద్ధం చేసుకొని మదీనాపై దాడి చేయకముందే వారి ప్రాంతానికి చేరుకొని వారిని చెల్లాచెదురు చేసి మదీనాపై దాడి చేయకుండా నిలువరించాలని తద్వారా వ్యాపార బృందాలు శాంతియుతంగా సిరియా చేరుకోవాలని నిర్ణయించిరి. ప్రజలు బయలు దేరాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. కావున ఒక వెయ్యి మందితో కూడిన సైన్యం బయలు దేరెను. రాత్రి పూట ప్రయాణం చేస్తూ పగలంతా రహస్యంగా ఉండేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. వారు స.అ.స. 15, 16 రోజుల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసిన తర్వాత దౌమతుల్ జందల్ చేరుకున్నారు. ముస్లింల రాక వార్త తెలిసి శత్రువులు పారిపోయారని అక్కడికి చేరుకున్న తర్వాత తెలిసింది. అక్కడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని రోజులు విడిది చేశారు. వారు స.అ.స. చిన్న చిన్న బృందాలను అటు ఇటు పంపినను శత్రువుల జాడ తెలియలేదు.

దౌమతుల్ జందల్ నుండి తిరిగి వచ్చిన విషయం గురించి ఇట్లు వివరాలు గలవు. అక్కడ మూడు రోజుల వరకు విడిది చేసిన తర్వాత మొత్తం సైన్యంతో సహా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరుగు ప్రయాణం మొదలు పెట్టి 20 రబీఉస్సాని తేదీన మదీనాకు చేరుకున్నారు. ఈ యుద్ధం తమ ఆశయాలు, ఫలితముల పరంగా చాలా ఉపయోగపడెను. ఈ యుద్ధం వలన ముస్లింలకు మొత్తం ప్రాంతం గురించి అవగాహన కలిగెను. అక్కడి ప్రాంతం మొత్తం గురించి తెలుసుకొనుట కూడ దీని ఒక ఉద్దేశముండెను.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. దుఆ గురించి మరల సూచించదలచితిని. అల్లాహ్ తఆలా ప్రపంచంలో సాధారణ శాంతిని ఏర్పాటు చేయాలని కూడ దుఆ చేయండి. ఈ శాంతి కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ హయాంలో కూడ ప్రయత్నించిరి. వారి స.అ.స. అవతరణ ఉద్దేశం ఇదే ఉండెను, ఇస్లాం బోధనల ఉద్దేశం కూడ ఇదే. ఇదంతా అల్లాహ్ తఆలా ప్రత్యేక అనుగ్రహంతో మాత్రమే సాధ్యమగును. ఇందుకు దుఆల ప్రత్యేక

అవసరం కూడ ఉంది.

బాహ్య పరిస్థితుల దృష్ట్యా ప్రపంచ వాసులు తమ పాదాలపై గొడ్డలి కొట్టుకుంటున్నట్లు కనిపిస్తుంది. ఎటు చూసినా శాంతియుత వాతావరణం కనిపించడం లేదు. మరో విషయం ఏమనగా ఇప్పుడు ఈ పశ్చిమ దేశాలలో ముస్లింలకు విరుద్ధంగా వేగంగా గాలి వీస్తుంది. ఇంకా పెరుగుతుందనే భావన గలదు. ఇందుకు కూడ ముస్లింలు తమ మనుగడ కొరకు ప్రయత్నాలు ముమ్మరం చేయవలెను, ఐక్యత ఏర్పడవలెను, తమ స్థితులను మెరుగు పర్చుకోవలెను.

అల్లాహ్ తఆలా ఈ విషయంను అర్థం చేసుకునేందుకు వీరిని అనుగ్రహించు గాక! ముస్లిం దేశాలు అనగా సూడాన్ మొదలగు దేశాలలో ముస్లింలే ముస్లింలను హింసిస్తున్నారు. వారి కొరకు దుఆ చేయండి. ధార్మిక నిజమైన ఉద్దేశంను విస్మరించి వీరు సోదరులను చంపుతున్నారు. ఇందుకే ముస్లిమేతరులు కూడ ముస్లింలను హింసిస్తున్నారు. దేశం, జాతికి సేవకులుగా, శాంతిని స్థాపించువారిగా అల్లాహ్ తఆలా వీరిని తీర్చిదిద్దుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*